18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 28 సెప్టెంబర్ 2024 | పేజీలు 11

రోడ్డు ప్రమాదాల నివారణకు

# పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 37 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని, అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకను ఎక్కడైనా చేయవలసిన

మిగతా 2లో

- టిడిపి గోబ్యాక్ అన్నా... వారిని ధిక్కరిస్తూ.. మునిసిపల్ పనులు చక్క దిద్దుతున్న వైనం
- ఈ నెల 10 న ఏకంగా 20 కీలక ఫైళ్లపై సంతకాలు
- కమిషనర్ కు అండగా అన్నీ తానై వ్యవహరిస్తున్న ఆర్ ఐ కీలక పాత్ర

> ధర్మవరం మున్సిపల్ చరిత్రలో ఎప్పుడు ఎన్నడూ లేని విధంగా విచిత్ర పాలన జరుగుతోంది. ప్రస్తుత కమిషనర్ మాకొద్దంటూ గో బ్యాక్ అంటున్న తెలుగుదేశం పార్టీని ధిక్కరిస్తూ క్యాంపు కార్యాలయం నుంచి పాలనకు శ్రీకారం చుడుతూ మునిసిపల్ కమిషనర్ మజాకా అనే రీతిలో వ్యవహరిస్తున్నారు.

## మునిసిపల్ కమిషనరా..
# మజాకా!




**ధర్మవరం మేజర్ న్యూస్:** అప్పట్లో వైసీపీ కి ఏకపక్షంగా వ్యవహరించి మున్సిపల్ ఎన్నికలలో టిడిపి వారిని నామినేషన్లు వేయకుండా కుట్రలు పనడమే కాకుండా ఆర్థికంగా కష్ట నష్టాలు గురి చేశారని అప్పట్లో టిడిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వివాదాస్పద కమిషనర్ గా ముద్రపడిన అదే మున్సిపల్ కమిషనర్ తిరిగి



**గత వైసిపి హయాంలో అనేక అవినీతి అక్రమాలకు గుడికడుతూ వైసీపీకి తొత్తుగా వ్యవహరిస్తూ వివాదాస్పద కమిషనర్ గా ముద్రపడ్డాడంటూ టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.**

మల్లికార్జున ఇక్కడికి రావడం పట్ల టిడిపి శ్రేణులు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున. కమిషనర్ అండగా ఓ ఆర్ ఐ అన్ని తానై వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం ప్రస్తుత ఆర్ ఐ శివ అవినీతి అక్రమాల్లో కీలకపాత్ర పోషించారన్న ఆరోపణలు పట్టణ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈనెల 10వ తేదీన ఏకంగా 20 కీలక ఫైల్స్ పై సంతకాలు చేయడం అందులో అధిక ఫైల్స్ ఆర్ ఐ శివ అనే వ్యక్తివి ఉండడం చూస్తుంటే వీరి అవినీతి ఆరోపణల బంధం ఇంకా తొలగిపోలేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

### అడ్మినిస్ట్రేషన్ అంతా క్యాంప్ కార్యాలయం నుంచే...

ప్రస్తుతం తిరిగి బదిలీపై వచ్చిన కమిషనర్ను ఇక్కడ బాధ్యతలు తీసుకోకూడదు అంటూ టిడిపి నియోజకవర్గ

మిగతా 3లో



మరుగుదొడ్లకు

# తలుపులు లేకపోతే ఎలా..?

గురుకుల పాఠశాల సిబ్బందిపై ఎమ్మెల్యే అసహనం

పాఠశాల ఆకస్మిక తనిఖీ..వంట సరుకుల నాణ్యతా లోపం..!

బాలికల గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లకు తలుపులు, గొళ్లాలు లేకపోతే ఎలా అంటూ సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అసహనం వ్యక్తం చేశారు.

08

రైతును చితకబాదిన

# పామిడి సీఐ యుగంధర్

ఆవేదనతో సెల్ఫీ వీడియో చేసిన రైతు శ్రీనివాసరెడ్డి

జిల్లా ఎస్పీని కలవడంతో నానా దుర్భాషలాడిన సీఐ

ఉన్నతాధికారిని కలిస్తే వేధింపులే దిక్కు

03



గత ఐదేళ్లలో నేషనల్ పార్క్ను

# సర్వ నాశనం చేశారు

వైసీపీ తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం

**శిల్పారామంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు**

**పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్**

**నేషనల్ పార్కుకు పూర్వ వైభవం తెస్తాం**

**అనంతపురం చెరువు కట్టను ట్యాంక్ బండ్ తరహాలో మారుస్తాం**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** గత ఏళ్లలో వైసిపి హయాంలో నేషనల్ పార్కును సర్వనాశనం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం శిల్పారామంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి తో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, టూరిజం అధికారులు, ఆర్కియాలజీ అధికారిని రజిత, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పర్యాటక దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ కొన్ని కార్యక్రమాలు కూడా ఇక్కడ నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ నేషనల్ పార్కు మొత్తం తిరుగుతూ అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 2014 నుంచి 19 లో నేషనల్ పార్క్ అద్భుతంగా ఉండేదని ఇది ఒక పర్యాటక ప్రాంతంగా మారిందన్నారు. కానీ వైసీపీ వచ్చాక దీనిని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కనీసం మొక్కలను బ్రతికించే పరిస్థితి కూడా ఇక్కడ లేదన్నారు. నేషనల్ పార్కుకు కచ్చితంగా పూర్వ వైభవం తెస్తామని.. ఇప్పటికే 10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకె ళ్లామని వివరించారు. మరోవైపు అనంతపురం చెరువు కట్టను ఒక ట్యాంక్ బండి తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ఇది నగరవాసులకు ఆహ్లాదకర ప్రాంతంగా మారుస్తామన్నారు. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి అన్ని అంశాలు తీసుకెళ్లమని.. త్వరలోనే ఇందుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక రంగం పూర్తిగా దెబ్బతినిందని అన్నారు. టూరిజంని వైసిపి ప్రభుత్వం అసలు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం శిల్పారామమేనని అన్నారు. ఇక్కడ

మిగతా 4లో

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# పకడ్బందీ చర్యలు

▸▸ మొదటి పేజీ తరువాయి

అవసరముంటేఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్జీవోలు రాబోయే రోజుల్లో ఇంకా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతివారం ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతపై స్లొగన్స్ ప్రదర్శించాలని, నగరంలో 40సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్ పూర్తి చేయాలని, దాని ఫీడ్ పోలీస్, జిల్లా కంట్రోల్ రూమ్ లోకి రావాలన్నారు. నగరంలో తపోవనం, సాక్షిఆఫీస్ రూట్‌లో లైటింగ్ ఏర్పాటు, కళ్యాణ దుర్గం రోడ్‌లో లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగా హన కల్పించాలన్నారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతు న్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టే విధంగా చూడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ.. నేషనల్ హైవేఅధికారులు మరియు ఆర్అండ్‌బి అధికారులతో కలిసి బ్లాక్ స్పాట్లను పర్యవేక్షించడం జరుగుతుందని, ఆ ప్రదేశాలలో తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, అనంతపురం డీఎస్పీ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ రఘు ప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటే శ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు జారిపడి సెంట్రింగ్ కార్మికుడు మృతి

కర్నూలు జిల్లాలోని వందగల్లు గ్రామవాసి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని జేఎన్టీయూ ఎదుట ఉన్న కాలనీలో సెంట్రింగ్ పనులు చేసుకుంటూ ఉన్న కార్మికుడు ప్రమాదవశాత్తు పైనుంచి జారి పడటంతో మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వారి కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా కోసిగి మండలం వందగల్లు గ్రామానికి చెందిన ఆంజనేయులు సెంట్రింగ్ పనుల నిమిత్తం అనంతపురం కు వచ్చాడు. జేఎన్టీయూ ఎదుట ఉన్న కాలనీలో సెంట్రింగ్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి జారిపడటంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయపడిన అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** నగరంలోని రుద్రంపేటలో గురువారం సాయంత్రం ఆసిడ్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వృద్ధురాలు సరిత కుళ్లాయమ్మ(75) శుక్రవారం మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందింది. యాసిడ్ తాగి ఆత్మహత్యయత్నానికి ఎత్నించిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను గురువారం సాయంత్రం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలను అందించి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోనే ఫిమేల్ వార్డులో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వాహనాల తనిఖీ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగసానివారిపల్లి సమీపంలోని బీటీ క్రాస్ వద్ద ఎస్ఐ గోపీ నాథ్ శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ గోపీనాథ్ మాట్లాడు తూ ప్రతి వాహన దారుడు ట్రాఫిక్ నిబం ధనలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల న్నారు. పరిమితికి మించి ప్రయాణికు లను ఆటోలలో తరలించరాదన్నారు. అతివేగం ప్రమాదకర మని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రయాణం చేసేటప్పు డు కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా గమ్యానికి చేరుకోవాలని సూ చించారు. పలు వాహ నాల రికార్డులను పరిశీలించి రికార్డులు సరిగా లేని వాహ నాలు ఈ చలానా ద్వారా జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయిన ఆరేళ్ల బాలికను వెతికి పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించిన అనంతపురం పోలీసులు

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు**

**చిన్నారి ఆచూకీ కోసం రంగంలోకి దిగిన అనంతపురం డీఎస్పీ, సి.ఐ లు, ఎస్సైలు**

**బాలికను అప్పగించడంతో హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేసిన చిన్నారి తల్లిదండ్రులు**

**చిన్నారిని సురక్షితంగా అప్పగించిన పోలీసు బృందాలను అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం మొదటి రోడ్డు శివాలయం సమీపంలో నవీన్, సౌమ్య దంపతులు నివాసముంటున్నారు. సౌమ్య స్థానిక రుద్రంపేటలో ఉన్న పుట్టింటికి వెళ్లింది. తల్లి దగ్గరకు వెళ్లిన తన్వి (06 సం.,) ఈరోజు సాయంత్రం స్థానిక రుద్రంపేట లోని శ్రీ చైతన్య స్కూల్ సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయింది. అర్ధగంటయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆ తల్లిదండ్రులు ఆందోళన చెందారు. రుద్రంపేట కూడలిలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నాల్గవ పట్టణ ఎస్సై రాంప్రసాద్ కు విషయాన్ని తెలియజేశారు. ప్రాథమికంగా ఆ పరిసరాలలో పోలీసులు విచారించగా... ఆ చిన్నారిని అదే ప్రాంతంలో సైకిల్ తొక్కుతున్న మరొక బాలుడు వెంట వెళ్లినట్లు తేలింది.



ఒక్కసారిగా పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఈ సమాచారం వెంటనే జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి చేరింది. తక్షణమే నగరంలో అన్ని పోలీసు స్టేషన్లు, బ్లూ కోల్ట్స్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రత్యేక పోలీసు బృందాలను సైతం రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. రుద్రంపేట, రాంనగర్ ప్రాంతాలలో ఇళ్లిళ్లు జల్లెడపట్టారు. గంటన్నర తర్వాత ఎట్టకేలకు రుద్రంపేట ప్రాంతంలోని ఓ ఇంట్లో ఉండటాన్ని గమనించి చిన్నారిని పట్టుకున్నారు. ఆ అమ్మాయి ఫాలోయింగ్ వెళ్లిన సైకిల్ తొక్కుతున్న బాలుడు కూడా తన్వి చదివే స్కూలు పిల్లవాడు కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సరదాగా ఆడుకుంటూ వెళ్లి ఇంటికి తిరిగి రాలేని స్థితిలో తప్పిపోయినట్లు పోలీసులు తెలుసుకుని చిన్నారిని ఆ తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను అప్పగించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారిని సురక్షితంగా అప్పగించిన అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు కనుమూరిసాయినాథ్, రాజేంద్రనాథ్ యాదవ్ , శ్రీకాంత్, సబ్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్ మరియు పోలీసు బృందాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.



## చిన్నారులు, గర్భిణులు వ్యక్తిగత పరిశుభ్రత అలవరుచుకోవాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, కేంద్రం పరిధిలోని గర్భవతులు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలని స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ జయప్రకాష్ గౌడ్, అంగన్వాడి నిర్వాహకురాలు శ్వేత నాగు తెలిపారు. పట్టణంలోని సచివాలయం నెంబర్ 13 లో శుక్రవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి పరిధిలోని కాలనీలను సందర్శించి వారికి పరిసరాల పరిశుభ్రత పై అనుసరించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం తో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. లేదంటే దోమల వ్యాప్తి పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు ప్రబులుతాయని చెప్పారు. అనంతరం పట్టణంలోని గ్రామ శివారు గుంతకల్ రహదారి వద్ద ఉన్న సంపద సృష్టి కేంద్రం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సహాయకురాలు పుష్పావతి, గర్భవతులు, అంగన్వాడి చిన్నారులు పాల్గొన్నారు.

## శ్రీ లాలుస్వామి ముఖ ద్వారమునకు
# భూమి పూజ శంకుస్థాపన

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండలం ఎన్ హనుమాపురం గ్రామం నందు సుప్రసిద్ధమైన ఎంతో పవిత్రమైన దేవాలయం శ్రీ లాలూ స్వామి దేవాలయం ఈ దేవాలయం ముఖద్వారమునకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా కనేకల్ మండల తహసిల్దార్ ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మరియప్ప విచ్చేశారు. భూమి పూజ కార్యక్రమం నిర్వహించి స్థానిక నాయకులు తహశీల్దార్ ఫణి కుమార్, టిడిపి నాయకులు వేలూరు మరియప్పను శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎన్ హనుమాపురం సర్పంచ్ జయరాం చౌదరి, ఎంపీటీసీ నరేంద్రబాబు, రఘునాథ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.





## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అమ్మాయిలకు నిర్ణీత వయస్సులోనే పెళ్లిళ్ల చేయాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఆరోగ్య విద్యా బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం, వివాహ వయస్సు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్ణీత వివాహ వయస్సు 21 ఏళ్లు నిండాకే అమ్మాయి, అబ్బాయిలకు పెళ్లిళ్లు చేయాలని గుర్తు చేశారు. బాల్య వివాహాల నిరోధక చట్టం అమలు లో భాగంగా చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం నేరం అన్నారు. బాలవివాహాలతో అమ్మాయిల ఆరోగ్యంతో పాటు వారు చదువుకు దూరమై వారి భవిష్యత్తు నాశనం అవుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలతో అమ్మాయిలు చిరు వయసులోనే గర్భం దాల్చి అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు. అదేవిధంగా కొందరు అబ్బాయిల మీద మోజుతో గర్భంలో ఉన్న శిశు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆడపిల్ల అయితే అబార్షన్ ద్వారా బ్రుణ హత్యలకు పాల్పడతారని అలా చేయడం నేరమని తెలిపారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేసుకున్నా, చేసినా అలాంటివారు శిక్షార్వులు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు ప్రియ, హెబ్సిబా, ఏఎన్ఎం అనూష , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అధికారులు, నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీడీవో రామచంద్ర, హౌసింగ్ ఏఈ శివారెడ్డి ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ ఈఓఆర్డి మాధవరెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఏ రోజు ఏది వండి పెట్టాలో అదేవిధంగా సక్రమంగా మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పెట్టాలని, విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని వారి సమస్యలను తీరుస్తామన్నారు. అలాగే అధికారులు, నాయకులు మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి విద్యార్థులతో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టిడిపి నాయకులు తిప్పేస్వామి శ్రీరాములు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమిషనరా.. మజాకా!!

➤ మొదటి పేజీ తరువాయి

ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశించడమే కాకుండా టిడిపి శ్రేణులు సైతం ఆయన రాకను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ధర్నాలకు సైతం వెనుకాడడం లేదు.
దీంతో మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి పాలనను పర్యవేక్షిస్తే టిడిపి వర్గాల నుంచి నిరసనలు వ్యక్తమవుతాయిన్న ఆందోళనతో కార్యాలయానికి వెళ్లకుండా క్యాంపు కార్యాలయాన్ని వేదికగా చేసుకొని పూర్తి పాలనకు దిగే పరిస్థితి ఏర్పడింది.

**టిడిపికి ఛాలెంజ్‌గా మారిన కమిషనర్..**

ప్రస్తుతం కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే టిడిపి అధినాయకులకు శ్రేణులకు ఛాలెంజ్ విసిరినట్లు అవుతుంది. కమిషనర్‌గా మల్లికార్జున ఎట్టి పరిస్థితుల్లోనూ కార్యాలయంలోకి అడుగుపెట్టనీయమని భీష్మించినా వాటన్నింటినీ కాదని తనదైన శైలిలో కమిషనర్ టిడిపిని ధిక్కరిస్తూ తను అనుకున్నంత పనిచేస్తూ వస్తున్నారు. మున్సిపల్ కార్యాలయాల్లోకి తనను రానీయకపోయినా తనదైన స్టైల్ లో తన విధులు నిర్వర్తించగలనని చేసి నిరూపిస్తున్నారు. టిడిపి శ్రేణులు మాత్రం కమిషనర్ కార్యాలయం లోకి వస్తే అడ్డగించడమే కాకుండా మీరు ఇక్కడ వద్దంటూ ఆందోళనకు దిగుతున్నారు. అయితే కమిషనర్ నివాసముండే ప్రాంతాన్ని కార్యాలయంగా మార్చుకొని విధులు నిర్వర్తిస్తున్న ఏమి చేయలేని పరిస్థితి వారిలో నెలకొంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు టిడిపి శ్రేణులు సమాయత్తమయ్యే పరిస్థితి ఏర్పడక మానదు.

**కమిషనర్ వెనక బలమైన అండ ఉండటమేనా..?**

గత ప్రభుత్వంలో వైసీపీకి పూర్తిగా అనుకూలంగా వ్యవహరిస్తూ అనేక అవినీతి అక్రమాలకు ఒడిగట్టారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నప్పటికీ తిరిగి అటువంటి వ్యక్తిని కమిషనర్ గా నియమించుకోవడం చూస్తుంటే వీటి వెనక బలమైన అండ ఉందన్నది జగమెరిగిన సత్యమే. ఏది ఏమైనా కమిషనర్‌గా అతనే కొనసాగుతూ ఉండడంతో టిడిపి శ్రేణులకు మింగుడు పడని పరిస్థితి నెలకొంది.

## మట్కా నిర్వాహకుడు అరెస్ట్

### 30,240 నగదు స్వాధీనం

**అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్**

**గంజాయి, మట్కాపై ప్రత్యేక నిఘా పెంచాం : సీఐ సాయి ప్రసాద్**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో గంజాయి, మట్కా పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో సీఐ సాయి ప్రసాద్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో మట్కా నిర్వహిస్తున్న గజ్జల నరేష్‌కుమార్ ఏ భయంకరను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. అతని వద్ద నుంచి 30,240 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ**

పెన్నానది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సాయి ప్రసాద్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన కడవల రవీంద్ర అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' పై ఇంటింటా అవగాహన కార్యక్రమం



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నియోజకవర్గంలోనూ చేపట్టిన అభివృద్ధిని పట్టణంలోని 24 వ వార్డులో ని ప్రజలకు వివరించడం జరిగిందని కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా తెలిపారు. కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా ఆధ్వర్యంలో గురు, శుక్రవారాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని వార్డు పరిధిలో నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, వందరోజుల పనిలో చేపట్టిన అభివృద్ధిని కౌన్సిలర్ ప్రజలకు వివరించారు. గతంలో ఉన్న ప్రభుత్వం చెత్త పై సైతం పన్ను విధించి ప్రజలను వంచించిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెత్త పై పన్నును రద్దు చేశారని తెలిపారు. అలాగే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు చేశారని, దీపావళి పర్వదినం సందర్భంగా మహిళలకు ఉచిత సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తుంటే.. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పట్టణాభివృద్ధికి, నియోజకవర్గంలోని మండలాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని సంక్షేమ పథకాలు వర్తింప చేయడానికి కృషి చేస్తానని కౌన్సిలర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగానే ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం.. ప్రజలందరికీ మేలు చేసే ప్రభుత్వం అంటూ తెలుపుతూ.. స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో భాస్కర, రోద్దం బషీర్, బాబావలి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోవర్ధన్ కు ఘనసన్మానం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గోవర్ధనకు శుక్రవారం ఎంపీపీ, ఎస్,వడ్డే పాలెం పాఠశాల(కుందుర్పి మండలం)ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుడు గోవర్ధన విద్యా రంగంలో అనేక సేవలు అందించారని. పాఠ్యపుస్తకాలు రచనలో ను జిల్లా లో ఉపాధ్యాయులుకు ఇచ్చే అనేక శిక్షణ కార్యక్రమాలు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో అనేక విద్యా రంగ కార్యక్రమాలు రూపొందడంలో పాల్గొన్నారు. వారి విద్యా రంగంలో చేసిన కృషికి అపస్ అనంతపురం జిల్లా శాఖ తరుపున గోవర్ధన్ కు పూలమాలవేసి దృశ్యాల కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయనకు చిరు జ్ఞాపికను భరతమాత చిత్రపటాన్ని బహూకరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి మరియు నరసింహ మూర్తి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రైతును చితకబాదిన పామిడి సీఐ యుగంధర్

**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఎస్పీని కలిస్తే బాధితులకు న్యాయం జరుగుతుందనేది అబద్దమే..అవును జిల్లాలోని పామిడి సీఐ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జిల్లాలోని పామిడి మండల కేంద్రంలో ఉన్న సిఐ యుగంధర్ పామిడి మండల పరిధిలోని రైతు శ్రీనివాసరెడ్డిని అత్యంత పాశవికంగా దుర్భాష లాడుతూ చితకబాదిన సెల్ఫీ వీడియో శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా చక్కర్లు కొట్టింది. అయితే ఈ అంశానికి సంబంధించి బాధిత రైతు శ్రీనివాసరెడ్డి శుక్రవారం సాయంత్రం సెల్ఫీ వీడియోతో తన ఆవేదనను వ్యక్తం చేశారు. తాను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి హాజరై తనకు జరిగిన అన్యాయాన్ని జిల్లా ఎస్పీ కు విన్నవించారు. దీంతో ఆయన సంబంధిత సీఐను వెళ్లి కలవండిఅంటూ అక్కడి నుంచి పంపించారు. దీంతో బుధవారం సాయంత్రం పామిడి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు చేరుకున్న రైతు శ్రీనివాసరెడ్డి తన వద్ద అన్ని డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నాయని తనకు తీరని అన్యాయం జరిగిందని దీంతో న్యాయం చేయమని వేడుకున్నాడు. ఒక్కసారిగా అతనిపై బూతుల పురాణం ఎత్తుకున్న సదరు సిఐ తనను కాదని తన స్టేషన్ దాటి జిల్లా ఎస్పీని ఎలా కలుస్తా వంటూ ఒక్కసారిగా బూతులతో అతనిని మానసికంగా కుంగిపోయేలా చేసాడు. అంతటితో ఆగకుండా అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ ను తీసుకొని పగలగొట్టినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అదే తీరుగా తన కార్యాలయంలో ఉన్న ఇతర వ్యక్తులను బయటకు పంపి ఒక్కసారిగా విచక్షణారహితంగా తనపై దాడి చేసినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.
జిల్లా కేంద్రానికి వెళ్లి జిల్లా ఎస్పీని కలిస్తే న్యాయం జరుగుతాదనేది ఏ మాత్రం నిజం కాదని, ప్రభుత్వం ఆయా జిల్లా కేంద్రాలలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం పేరుట నిర్వహిస్తున్న కార్యక్రమం కేవలం నామ మాత్రమేనని తెలుస్తోంది. ఉన్నతాధికారులు కిందిస్థాయి వారిని కలవమని చెప్పడం కిందిస్థాయి వారు దానిని పెడచెవిన పెట్టడం లేదంటే వారిపై దాడులకు పాల్పడడం సర్వసాధారణంగా మారిపోయాయి. ప్రభుత్వం కేవలం నామమాత్రంగానే వీటిని నిర్వహించి చేతులు దులుపుకుంటూ ఉందని ప్రజలలో తీవ్ర వ్యతిరేకత తెలుస్తోంది. ఇంత భారీ ఎత్తున తతంగం కొనసాగిన నేపథ్యంలో సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటారా లేక ఇది సర్వసాధారణమే అంటూ వదిలేస్తారా అనేది వేచి చూద్దాం.





## మహేష్ కుటుంబానికి అండగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

**నిధులు లేకున్నా బద్దే నాయక్ మిత్రుడు ఎన్ఆర్ఐ ద్వారా బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయం**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిస్తున్నారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ లో నిధులు లేకున్నా ఎన్ఆర్ఐ మిత్రుడు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన మహేష్(36) అనారోగ్యంతో వారం క్రితం మరణించారు. కుటుంబ పెద్ద మరణించాక వారి కుటుంబం చాలా దయనీయ స్థితిలో ఉంది. ఇతనికి ముగ్గురు పిల్లలు కలరు. మహేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ను గ్రామస్తులు విన్నవించగా ట్రస్ట్ వారు ఓ ఎన్ఆర్ఐకి వీరి కుటుంబ పరిస్థితులను వివరించగా మీ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరం చూస్తుంటానని తప్పకుండా సహాయం చేద్దామని ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ. 2లక్షలు ఇవ్వడానికి ముందుకొచ్చారు. రూ. 2లక్షలు మహేష్ కూతురైన జాహ్నవి పేరుమీద పోస్ట్ ఆఫీస్‌లో 5ఏళ్ళ కాలానికి డిపాజిట్ చేయించి కుటుంబ సభ్యులకు ఖాతా పుస్తకాలను గ్రామస్తుల సమక్షంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫైర్మన్ బద్దేనాయక్ అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సురేష్, ట్రెజరర్ అబ్దుల్ వాహబ్ సెక్రటరీ హరి, సభ్యులు తిప్పేస్వామి, సాయినాథ్, ఎంఎస్ హనుమంతరాయుడు, యువకులు తిమ్మరాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలువపల్లి గ్రామం వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామ సమీపంలో ఉన్న పెన్నా నదిలో అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను శుక్రవారం తెల్లవారుజామున పట్టుకొని కేసు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎస్సై శివ మాట్లాడుతూ అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని తహసిల్దార్ షర్మిల కు సరెండర్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని, మొత్తం ఐదు టాక్టర్లు సీజ్ చేశామన్నారు. అందులో నాలుగు ట్రాక్టర్లు ఆత్మకూరు గ్రామానికి చెందినవని, ఒకటి అనంతపురం పట్టణానికి చెందిన ట్రాక్టర్ అని ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శివ తెలిపారు.

## పరిశుభ్రత పాటించాలి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, తద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ తెలిపారు. అనంతపురం రూరల్ –5 సెక్టార్ పరిధిలోని ఏ నారాయణపురం –1 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం, పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పౌష్టికాహారం గురించి తల్లులు, గర్భిణులకు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ కౌసర్ భాను, హెల్పర్ రమాదేవి, ఏఎన్ఎం శైలజ, ఎమ్ ఎల్ హెచ్ బి హేమ, తదితరులు పాల్గొన్నారు.




# గత ఐదేళ్లలో నేషనల్ పార్క్‌ను సర్వ నాశనం చేశారు

▸▸ మొదటి పేజీ తరువాయి

పిచ్చి మొక్కలు, కంపముక్కలు పెరిగి పందులకు ఆవాసంగా మారిందన్నారు. అనంతరం జిల్లా టూరిజం శాఖ వారి హెరిటేజ్ టూరిజం సర్క్యూట్ మరియు ప్రపంచ పర్యాటక దినోత్సవం -2024 పోస్టర్లను ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డివిఈఓ వెంకటరమణ నాయక్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ అధికారిని రజిత, అనంతపురం రూరల్ తహసిల్దార్ హరిబాబు పర్యాటక శాఖ సిబ్బంది, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, జనసేన నాయకుడు అంటే ఈశ్వరయ్య, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నాగభూషణ, భక్తవత్సలం నాయుడు, బోయపాటి బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## శరన్నవరాత్రుల ప్రత్యేక పూజలకు అనుమతులు మంజూరు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం పెద్దమ్మతల్లి ఆలయం నందు రాబోవు శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించుకునేందుకు అనుమతులు మంజూరు చేయవలసినదిగా దేవాదాయ కార్యదర్శి దుర్గా ప్రసాద్‌నకు పెద్దమ్మ తల్లి కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం యాడికి చెన్నకేశవ స్వామి ఆలయం నందు దేవాదాయ కార్యదర్శి దుర్గాప్రసాద్ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. పెద్దమ్మ తల్లి ఆలయం దేవాదాయ శాఖలో చేరినందువలన గత రెండు సంవత్సరాల నుండి అమ్మవారి ధూప దీప నైవేద్యాల కొరకు రు.5వేలు ప్రతినెల మంజూరు చేస్తున్నట్లు, ఆయన తెలిపారు. ఆలయ కమిటీ వినతి మేరకు శరన్నవరాత్రుల సందర్భంగా పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించుకునే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేసుకోవలసినదిగా వివో పలు సూచనలు సలహాలు అందించారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీఐ




**పుట్టపర్తి, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మహిళా పోలీస్ స్టేషన్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గోపీనాథ్ రెడ్డి ఎస్పీ చాంబర్లో శుక్రవారం జిల్లా ఎస్పీ వి రత్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. విధులలో అంకితభావంతో పనిచేసి పోలీస్ ప్రతిష్టను పెంచే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు.

# సంఘం సేవలు అమోఘం

### మేయర్ మహమ్మద్ వసీం సలీం



**అనంతపురం క్రైం, మేజర్‌న్యూస్ :** అనంతపురం నగరపాలకలో కార్యదర్శిగా, ఎంఎచ్ఓ గా సంఘం శ్రీనివాసులు అందించిన సేవలు అమోఘమని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. అనంతపురం నగరపాలక లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళు తున్నటువంటి సంగం శ్రీనివాసులకు శుక్రవారం అనంతపురం నగరపాలక కౌన్సిల్ హాల్ లో ఘనంగా సన్మానించారు. మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డిలతో కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ..

ఐదు సంవత్సరాలకు పైగా సంఘం శ్రీనివాసులు ఉద్యోగ బాధ్యతలు ఎంతో అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ప్రధానంగా కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ఆయన చేసిన పనితీరు వెలకట్టలేనిది అన్నారు. అనంతపురం నగరంలో వరదలు వచ్చిన సమయంలో మంచి సేవలు అందించారన్నారు. పనిచేస్తున్న వారికి సాధారణంగా బాగా పనిచేసే వారికే విమర్శ ఉంటుంది ఆ విమర్శలనే ఆయుధంగా వాడుకొని మరింత పట్టుదలతో సేవలు చేశారన్నారు. ఇక్కడ కేవలం ఒక విభాగానికి పరిమితమై సేవలు అందిస్తే ఒక పెద్ద మున్సిపాలిటీకి హిందూపురానికి ఆయన్ని కమీషనర్ గా నియమించడం ఆయన పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభుత్వాలు, అధికారులు మారుతుంటారని ప్రతి అధికారి ప్రభుత్వ ప్రతినిధిగా ప్రభుత్వం చెప్పే ఏ కార్యక్రమాన్ని అయినా విజయవంతంగా నిర్వహిస్తే మంచి గుర్తింపు ఉంటుందని సంఘం శ్రీనివాసులు కూడా ప్రభుత్వం ద్వారా చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఇతరత్రాలకు సంబంధించి ప్రజల వద్దకు చేర్చడం కోసం బాగా కష్టించి పనిచేశారన్నారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుంది అనడానికి సంగం శ్రీనివాస్ గారికి వచ్చిన అవకాశమే ఇందుకు నిదర్శనం అని ప్రతి ఉద్యోగి వారికి అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసిపి హరిప్రసాద్, పలువురు కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్ ఉద్యోగులు పాల్గొన్నారు.





## పెన్నహోబిలం ఆలయ కార్యనిర్వహణ అధికారిగా సాకే రమేష్ బాబు బాధ్యతలు స్వీకరణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా సాకే రమేష్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి సాకే రమేష్ బాబు మాట్లాడుతూ ఆలయ అధికారిగా నాలుగోసారి బాధ్యతలు తీసుకొని, స్వామి సన్నిధిలో భక్తులకు సేవలు అందించడం పట్ల గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి, స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. విడపనకల్లు మండలం పాల్తూరు ఉండబండ వీరభద్ర స్వామి ఆలయము నుంచి సాకే రమేష్ బాబు ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న కె. విజయ్ కుమార్ పాల్తూరు ఉండబండ వీరభద్ర స్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. 2022 ఫిబ్రవరి 3వ తేదీ ఆలయ అధికారిగా బాధ్యతలు తీసుకున్న కె. విజయ్ కుమార్ దాదాపు 30 నెలల పాటు విధుల్లో కొనసాగారు. అయితే స్వామి వారి లడ్డు ప్రసాదం విక్రయాల్లో, అన్నదాన విరాళాల సేకరణ, వసతి గదుల నిర్వహణ లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి అపకీర్తిని మూట కట్టుకున్నట్లు భక్తుల నుంచి ఆరోపణలు ఎదుర్కొన్నారు. స్వామివారి నూతన బ్రహ్మరథం తయారీ గాలికి వదిలేసి, రథం ఏర్పాటుకు దాతలు సమర్పించిన కానుకలు సైతం పక్కదారి మళ్లించారేమోనన్నా అనుమానాలను దాతలు సైతం వ్యక్తం చేసిన పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఆలయ అధికారిగా బాధ్యతలు తీసుకున్న సాకే రమేష్ బాబు నూతన రథం తయారీని సవాల్ గా తీసుకొని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తారన్న ఆశాభావాన్ని భక్తులు, దాతలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకాలా చార్యులు, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు, గుండురావు, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్ పాల్గొన్నారు.



### సీఎం రిలీఫ్ ఫండ్..

# నిరుపేదలకు కష్టకాలంలో ఆదుకుంటోంది

## సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**నగరానికి చెందిన 5మంది బాధితులకి చెక్కులు అందజేసిన దగ్గుపాటి**

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే**

అనంతపురం విద్య మేజర్ న్యూస్

సీఎం రిలీఫ్ ఫండ్ కష్టకాలంలో ఎన్నో కుటుంబాలను ఆదుకుంటోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో ఆపరేషన్లు చేయించుకున్న బాధితులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారి వివరాలు.. కోసినేపల్లి వేణుగోపాల్ - రూ.105452, డొక్కా కల్పన - రూ.23920, పచార శశికళ - రూ.101964, మారుతీ ప్రసాద్ - రూ.35000, దూదేకుల రేహాన D/O సిద్ధయ్య రూ.69650లకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి దగ్గుపాటి ఆరా తీశారు. మరేదైనా కష్టం వస్తే.. తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనుకోకుండా పెద్ద పెద్ద జబ్బుల బారిన పడి.. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్న వారు చాలా మంది ఉన్నారన్నారు. ఈ ఆర్థిక భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందించినట్టు చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ విషయంలో అనంతపురం నగరానికి పెద్ద పీట వేశారన్నారు.

ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు, గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ మోహన్ కుమార్, మాజీ కార్పొరేటర్ సరళ, తెలుగు మహిళ నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నగర కార్యదర్శి చెరుకు తోట పవన్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రహీం, బాబు, అశోక్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం..

**- నేడు జనసేన అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టిసి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు మహా ప్రసాదం కల్తీ ద్వారా జరిగిన అపచారానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ చెప్పారు. శనివారం ఉదయం 10 గంటలకు శ్రీనివాస్ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు హెూమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో నగర జిల్లా కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు జనసైనికులు వీర మహిళలు అభిమానులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు.

## మెడికల్ కళాశాలలో వేధింపుల పర్వంపై జడ్జి విచారణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో లైంగిక వేధింపుల పర్వానికి సంబంధించి జిల్లా న్యాయ సేవాధికార జడ్జి శివప్రసాద్ యాదవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈనెల 22వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పై వివిధ సామాజిక మాధ్యమాలలో వచ్చిన ఆరోపణ లపై ఆయన ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని పీజీ మరియు యుజి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో లైంగిక వేధింపుల అంశానికి సంబంధించి జరిగిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని ఈ అంశానికి సంబంధించి అన్ని విషయాలు ఆయన వారితో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల పరిధిలో జరిగే అనేక అంశాల గురించి ఆయన మాట్లాడారు. దీంతో ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో జరుగుతున్న వివిధ అంశాలను ఆయన నిశితంగా పరిశీలించారు.

## రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చెయ్యాలి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాయలసీమ ప్రాంతానికి చెందిన కర్నూల్ నగరంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానం(హై కోర్టు) ఏర్పాటు చేయాలని ప్రజా స్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓపీడిఆర్)జిల్లా అధ్యక్షులు రజాక్ ,కార్యదర్శి ఉపేంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతపురం పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ... కర్నూలులో న్యాయ రాజధానిగా ఏర్పాటు చేస్తామని గత వైయస్సార్ ప్రభుత్వం చెప్పిందన్నారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం హైకోర్టు బెంచి మాత్రమే ఇస్తామని చెప్పడం రాయలసీమ ప్రజలను వంచించడమే అన్నారు. ప్రభుత్వం రాయలసీమ ప్రజల ఆకాంక్షను గుర్తించి హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన శ్రీబాగ్ ఒప్పందం ప్రకారంరాయలసీమలో రాజధాని లేక ఉన్నత న్యాయస్థానం ప్రజలు ఏది కోరుకుంటే అది రాయలసీమలో ఏర్పాటు చెయ్యాలని ఉందన్నారు. ఇప్పటికే రాజధాని ఎంపిక పూర్తి అయినందున హైకోర్టు ఏర్పాటు చేయలన్నారు. అదేవిధంగా లా యూనివర్సిటీ అమరావతికి తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వెంటనే ఆ ప్రయత్నం ఉప సంహరించుకోవాలన్నారు. ప్రభుత్వ వైఖరి మారకుంటే ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ప్రకాష్,శంకర్ సభ్యులు రాము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**- క్రీడాకారిణి ని అభినందించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



కదిరి మేజర్ న్యూస్: నేటి నుండి పొట్టి శ్రీరాములు జిల్లా వెంకటగిరి నందు ప్రారంభం కానున్న అండర్ 15 బాలికల రాష్ట్ర స్థాయి పోటీ లకు దక్షిణ మండలం జట్టు నుంచి పాల్గొం టున్న కదిరి క్రీడా కారిణి తేజేశ్వని ని కదిరి శాసన సభ్యులు, కదిరి మండల క్రికెట్ సంఘం అధ్యక్షులు కందికుంట వెంకట ప్రసాద్ అభినందనలు తెలిపారు. పోటీలకు ఎంపికై.. పోటీలలో రాణిం చాలని ఆశీ స్సులు అందచే శారు. ఈ సందర్భంగా తేజేశ్వని కి షూస్, టీ .షర్ట్, అలాగే మరో కదిరి ఆణిముత్యం రాష్ట్ర క్రీడాకారిణికి అర్షియా కి టీ. షర్ట్ కదిరి క్రికెట్ సంఘం తరపున అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ క్రికెటర్, క్రికెట్ సంఘం కోశా ధికారి ముబారక్, నరసింహమూర్తి, సాధన పాఠశాల హెచ్ఎం సాదిక్, టీడీపీ పట్టణ అధ్య క్షులు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు శివ , సీనియర్ క్రీడాకారులు జగన్, సాయి ప్రణీత్, తాకిబ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథం అలవర్చుకోవాలి..

**- రాష్ట్ర ముత్తవల్లీల సంఘం అధ్యక్షుడు కె.ఎం.షకీల్ షఫీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర ముత్తవల్లి ల సంఘం అధ్యక్షుడు కేఎం షఫీ షఫీ పిలుపునిచ్చారు. శుక్రవారం పాత ఊరు స్వర్ణకారుల వీధి లో మీలాద్ ఉన్ న బీ ( స్వ . అలై. )పండుగ ఉత్సవాల్లో భాగంగా సయ్యదా మాసుమా బీబీ సారా బీబీ దర్గా వద్ద కులమతాలకు అతీతంగా మీలాద్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ ,మైనార్టీ నాయకులు తాజ్ తదితరులుహాజరయ్యారు. ఈ సందర్భంగా దర్గా యందు ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేక దువా ప్రార్ధనలు జరిగాయి. అనంతరం అతిథులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా షకీల్ షఫీ మాట్లాడుతూ ప్రతి మనిషి నైతిక విలువలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతసామరస్యానికి ప్రతికగా మీలాదున్ నబీ పండుగ వేడుకలు నిర్వహించుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. మహమ్మద్ ప్రవక్త పేరుతో ప్రజలకు చేరువగా మానవత దృక్పథంతో అన్నదాన కార్యక్రమాన్ని గతం 60 సంవత్సర కాలంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ నేటి తరుణంలో సమాజంలోని ప్రతి ఒక్కరు కక్షలు కార్పన్యాలకు దూరంగా ఉంటూ కలిసిమెలిసి సోదరుభావంతో మెలగాలని అలాగే సమాజాభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దైవానుగ్రహం కొరకు సేవా కార్యక్రమాలు చేపట్టి మానవత్వాన్ని చాటుతూ నిరుపేద ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాఫిజ్ జబ్బార్ దర్గా అద్యక్షులు ఎక్బాల్, కార్పొరేటర్ బాబా, కోశాధికారి మాబు, అస్లాం, అరిఫ్, జావేద్, బాబా కలేష , జీలాన్, మచేంద్ర పద్మాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన అసిస్టెంట్ కలెక్టర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న శుక్రవారం ఎస్పీ ఛేంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీని కలిసిన ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని ప్రొహిబిషన్ ఎక్సైజ్ విభాగం డిప్యూటీ కమీషనర్ నాగమద్ధయ్య, అసిస్టెంట్ కమీషనర్ మునిస్వామిలు శుక్రవారం ఎస్పీ ఛేంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## "సూర్య" వార్తకు స్పందన

**- రహదారిని పరిశీలించిన పంచాయతీ అధికారులు**



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో చిన్నపా టి వర్షానికి చిత్తడిగా మారి ఆ రహదారి చెరువును తలపిస్తుం ది. శుక్రవారం సూర్య దినపత్రికలో ప్రచురించడంతో ఈవోఆర్డి నసీమా, పంచాయతి కార్యదర్శి చంద్ర రహదారి ని పరిశీలించి త్వరలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రహదారు పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ రహదారి సమస్యను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సూర్య దినపత్రికకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాలు బయపడితే సంఘాలు, విద్యార్థుల తల్లితండ్రులపైనే ఆరోపణలు, నిందలా?

**- డీసీవో చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతాం..**

**- దళిత విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరిక..**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి జరిగిన అడ్మిషన్ల భర్తీలో అవతవకాలు ప్రశ్నించిన, విద్యార్థికి తక్కువ మార్కులు వస్తే ఎక్కువ మార్కులు, ర్యాంకు వేసుకుని తల్లితండ్రులు సీటు కోసం ఆర్జీ ఇచ్చారని చెప్పి ఆరోపణలు చేస్తూ నిజాలు బయటపడితేనే డీసీవో దళిత విద్యార్థి సంఘాలు, ఆర్జీలు ఇచ్చిన తల్లితండ్రులపైనే నిరాధర ఆరోపణలు, నిందలు వేసి దొంగలు చిత్రికరించే ప్రయత్నం చేస్తారా అని సీనియర్ నాయకులు కెపీ నారాయణస్వామి, వీసీకె రాష్ట్ర కార్యదర్శి మంద రమేష్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్‌లు ప్రశ్నించారు. శుక్రవారం నగరంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ గురుకులల్లో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో ఓ విద్యార్థికి 13 మార్కులు వేస్తే మేరిట్ లిస్ట్‌లో మాత్రం 18 మార్కులు, ర్యాంకు 9415 వేసి సీటు ఇచ్చారని, ఈ సీటు డీసీవోకు తెలియకుండా ఎలా కేటాయిస్తారన్నారు. పైగా విద్యార్థి తల్లితండ్రులే ర్యాంకు కార్డులో 18 మార్కులు వేసి, ర్యాంకు 9415 వేసి ఆర్జీ ఇచ్చారని, వాటి ఆధారంగానే సీటు కేటాయించినట్లు డీసీవో చెబుతున్నారని, చివరకు ఆయన విద్యార్థుల తల్లితండ్రులనే ఫోర్జరీ చేసే దొంగలను చేసేలా ప్రకటన ఇవ్వడం బాధాకరమని, ఇలాంటి డీసీవోను గతంలో ఎన్నడు చూడలేదన్నారు. నిరుపేద, చదువురానికి వారికి నకిలీ మార్కులు, ర్యాంకులు వేసి అంత టెక్నాలజీ ఎక్కడి నుంచి వస్తుందని, ఎలా చేస్తారని ప్రశ్నించారు. రెండున్నర నెలలుగా తాము పోరాడుతుంటే అవకతవకాలకు సంబంధించి ఏదైనా ఒక్క ఆధారం ఇచ్చారని డీసీవో చెబుతున్నారని,.. ఆధారాలతో సహా బయటపడితే, దానిని కప్పిపుచ్చుకునేలా మెరిట్ లిస్ట్‌లో పొరపాటున 18 మార్కులు, ర్యాంకు 9414 పడిందని డీసీవోనే కప్పిపుచ్చుకునేలా ప్రకటన చేయడం విడ్డూరమన్నారు. ఇలాంటివి డీసీవో కార్యాలయంలో ఇంకా ఎన్ని జరిగాయో... ఎంత మంది 17,18 మార్కులు విద్యార్థులకు అన్యాయం జరిగిందోనన్న అనుమానాలు న్నాయని, మొత్తం విద్యార్థులకు సీట్లు కేటాయించేది... జిల్లా డీసీవో కార్యాలయం నుంచే కాబట్టి ఇక్కడే మార్కులు, ర్యాంకుల్లో గోల్‌మాల్ జరిగి అనర్హులకు.. మెరిట్ లేని విద్యార్థులు సీట్లు కేటాయించినట్లు అనుమానాలు న్నాయని, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు వెంటనే డీసీవో కార్యాలయంలో ఆర్జీలను, జాబితాలన్నింటి పరిశీలించి మొత్తం వాస్తవాలను వెలుగులోకి తెచ్చి తప్పుడు మార్కులు, ర్యాంకులు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవతవకాలకు కారణమైణ డీసీవోపై చర్యలు తీసుకోకపోతే జిల్లా దళిత విద్యార్థి సంఘాలన్నింటిని కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చూడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బడిగరాజు, దళిత సంఘాల నాయకులు సిద్దార్‌బాబు, మహలింగ, మద్దెలచెరువు వెంకి, స్టూడెంట్ యూనియన్ నాయకులు మారుతీ, చైతన్యకుమర్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# ధీరజ్‌ను అభినందించిన మంత్రి సవితమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్బంగా ధీరజ్ తయారు చేసిన మొబైల్ యాప్ ను బి.సి. వెల్ఫేర్ మంత్రి యస్ సవితమ్మ ఆవిష్కరించారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గంధం ధీరజ్ తయారుచేసిన ఈ యాప్ నందు శ్రీ సత్యసాయి జిల్లా నందు గల వివిధ పర్యాటక ప్రాంత వివరాలను మరియు వాటి ప్రాముఖ్యతను తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ మరియు తమిళం భాషల్లో తెలియజేయడం జరిగినది. ఈ యాప్ నందు ఏయే పర్యాటక ప్రాంతం ఎంత దూరంలో ఉన్నదో ఒకే స్క్రీన్ నందు అన్ని పర్యాటక ప్రాంతాల యొక్క దూరాలను కూడా తెలియజేస్తుంది. మరియు ఆ ప్రాంతానికి రూట్ మ్యాప్ కూడా చూపిస్తుంది. అలాగే ప్రస్తుతం ధీరజ్ తయారుచేస్తున్న మరికొన్ని మొబైల్ అప్లికేషన్ గురించి తెలుసుకుని ధీరజ్ ను అభినందించడం జరిగినది. ఇంత చిన్న వయస్సులోనే ధీరజ్ చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకుని నీకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తానని తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గంధం శ్రీధర్, బాలకృష్ణ చౌదరి, పచ్చా అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ యాప్ ను ప్లే స్టోర్ నందు ఎస్ఎస్ఎస్‌డి టూరిజం అని టైపు చేసి డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# విద్యార్థులు కష్టపడి కాదు.. ఇష్టపడి చదవాలి..

**-విద్యార్థులతో సంభాషించిన ఎంఈఓ శ్రీనివాసులు..**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని అప్పుడే విజయాన్ని సాధిస్తారని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వినూత్న రీతిలో విద్యార్థులతో కలసి కూర్చొని విద్యార్థులు చేస్తున్న పిబిఎల్ యాక్టివిటీని పరిశీలించారు. యాక్టివిటీకి సంబంధించిన విషయాలను విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థులు ఏదైనా విషయాన్ని చేయడం ద్వారా జ్ఞానాన్ని ఎక్కువ సంపాదించుకుంటారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే నమూనాను బాగా చేసినందుకు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన పోటీలను పరిశీలించారు. అలాగే పీఎం శ్రీ కి సంబంధించిన వివరాలను ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రమీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి ముత్యాలప్ప, సుధాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.!



**ధర్మవరం మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ టీచర్ల సమస్య లను పరిష్కరించాలన్న డిమాం డ్లతో యూటీఎఫ్ నాయకులు శుక్రవారం ఎంఈఓ-1.2- రాజేశ్వరి, గోపాల్ నాయక్ లకు వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మార్సీ ఎంఈఓలకు ఉపాధ్యాయుల సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టివి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి దాదాపు 10 సంవత్సరాలు కావస్తున్నా ఈనాటికి ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అన్నిసౌకర్యాలు, ఉత్తర్వులు ఇదే వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపాలిటీ టీచర్లకు పరిష్కారం చూపారు. మున్సిపాలిటీ హైస్కూల్లో తగినంత సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్ జి టి, పండిట్, పీఈటి పోస్టులను అప్డేట్ చేయాలి. నవంబర్ లోగా అప్డేట్ పోస్టులలో మున్సిపాలిటీ టీచర్లకు ప్రమోషన్లు, మునిసి పాల్ హెచ్ఎం లలో అర్హులైన వారికి అర్బన్ ఎంఈఓ గా నియమించాలన్నారు. మునిసిపాలి టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలను తెరవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రామకృష్ణ నాయక్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హరికృష్ణ, సాయి గణేష్, నాయకులు లక్ష్మయ్య, రాంప్రసాద్, హెచ్ ,రామాం జనేయులు, హరి శంకర్, ఆంజనేయులు, కుళ్లాయప్ప, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**100శాతం ఉత్తీర్ణత కోసం**

# జెడ్పి ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్న ఎంఈఓ-1



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జెడ్పి ఉన్నత పాఠశాలను వచ్చే సంవత్సరం 100శాతం ఉత్తీర్ణ ను సాధించడానికి దత్తత తీసుకున్నట్లు మండల విద్యాశాఖా ధికారి -1 కె జాన్ రెడ్డప్ప తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని మదింపు చేసుకొని 100శాతం ఉత్తీర్ణత సాధిస్తామని తెలిపారు. విద్యార్థినులతో సమావేశమై పరీక్షలకు సంబందించి కొన్ని సూచనలను తెలియజేయడం జరిగింది. అలాగే మండలంలోని ఎంపిపిఎస్ మల్లెల, ఎంపియుపిఎస్ కొండాపురం, ఎంపిపిఎస్ మద్దలకుంట్లపల్లె, ఎంపిపిఎస్ ఆర్ రాగిమేకలపల్లి, మొదలగు వాటిని తనిఖీ చేయడం జరిగింది.

# హైస్కూలును తనిఖీ చేసిన జెడ్‌పీ సీఈఓ



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ సీఈఓ ఓబుళమ్మ శని వారం బత్తలపల్లి పర్య టించారు. పర్యటనలో భాగంగా సీఈఓ గర్ల్స్ హై స్కూల్ మరియు బాయ్స్ హై స్కూల్ మధ్యాహ్నం భోజన కార్యక్రమం తనిఖీ చేసారు.స్కూల్ పిల్లలకు స్వచ్ఛత హే సేవ కార్యక్రమం యొక్క ఆవశ్యకత తెలుపుతూ విద్యార్థులకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గురించి వారితో చర్చించారు..అలాగే స్కూల్ ప్రాంగణం ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరిని ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు...అలాగే స్కూల్ ప్రాంగణం లో ఇంకుడు గుంతలు త్రవ్వి వర్షం నీటిని ఒడిసిపట్టాలని సూచించారు. బాయ్స్ %ద%గర్ల్స్ హై స్కూల్ ముందర వ్యాపార భవన సముదాయల నిర్మాణం కొరకు అవకాశాలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి మనోహర్ , పంచాయతీ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు , స్కూల్స్ కమిటీ గౌరవ అధ్యక్షులు జక్కంపూడి నాగభూషణం ,విద్య కమిటీ చైర్మన్ షేక్ దాదా ఖలీందర్ ,గర్ల్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రాజేశ్వరి , బాయ్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# తహశీల్దార్‌ను కలిసిన తెదేపా యువ నాయకులు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బత్తలపల్లి నూతన తహసిల్దార్‌గా డి.స్వర్ణలత శనివారం బాధ్యతలను చేపట్టారు. తాసిల్దార్ ను మండలంలోని టిడిపి యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఏదైనా సమస్య ఉండే ఆఫీస్ కు వస్తే ఆ సమస్యలను వెంటనే పరిష్క రించాలని ఆమె దృష్టికి తీసుకువచ్చారు.కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అనుగుణంగా ప్రజలకు సులువుగా పనులు అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ని కోరారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో గంటాపురం యూత్ ఐకాన్ నెట్టెం అశోక్, బోయపాటి అప్ప స్వామి, ధర్మవరం చిన్న యాదవ్, మాలవంతం బాబు పాల్గొన్నారు

# రెండు దుకాణాల్లో చోరీ

**-గంటల వ్యవధిలోనే దొంగను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని హిందూపురం రోడ్డులో గల స్టేట్ బ్యాంక్ పక్కన రెండు దుకాణాలలో పైకప్పు తొలగించి బట్టలు నగదు సామాగ్రిని ఎత్తుకెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు ఒక దుకాణంలో సెల్ ఫోన్ ఎత్తుకెళ్లడంతో సెల్ ఫోన్ ఆధారంగా దొంగను కదిరిలో అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు. పట్టణంలోని మల్లాపల్లి షాకీర్ కు చెందిన చాక్లెట్ బాయ్ గార్మెంట్స్ దుకాణంలో పై కప్పుకు గల రేకులను తొలగించి లోపలికి దిగి బట్టలు, నగదు, సెల్ ఫోను ఎత్తుకెళ్లాడు. పక్కనే గల అఫ్జల్ కు చెందిన దుకాణంలో ఐదువేల నగదు తో పాటు గిఫ్ట్ వస్తువులను ఎత్తుకెళ్లాడని బాధితులు పోలీసులు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బోయ శేఖర్ ముమ్మరంగా దర్యాప్తు చేపట్టి గంటల్లోనే దొంగను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

# గోరంట్ల తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల తహశీల్దార్ గా జి మారుతి శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ఎన్నికల నిబంధనలో భాగంగా విచ్చేసిన అక్బల్ భాష దువ్వూరు తహసిల్దార్ గా బదిలీ కావడంతో ఇక్కడే డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి బాధ్యతలు నిర్వహిస్తున్న రెడ్డి శేఖర్ కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. అయితే ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా రెగ్యులర్ తహశీల్దార్ గా అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం నందు ఏఓ గా పనిచేస్తున్న జి. మారుతి నీ గోరంట్ల తహసిల్దార్ గా బదిలీ చేశారు. దీంతో ఆయన భాధ్యతలు చేపట్టారు.

# విద్యుత్‌శాఖ ఎఈ బాధ్యతల స్వీకరణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల విద్యుత్ శాఖ ఎఈగా బాలకృష్ణ నాయక్ బాద్యతలను స్వీకరించడం జరిగింది. సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ పని చేస్తున్న ఏఈ శ్రీనివాసులను గాండ్లపెంటకు బదిలీ కావడంతో నాలమాడలో విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ నాయక్ ఇక్కడకు బదిలీ చేయడం జరిగింది. ఆయన శుక్రవారం తన కార్యాలయంలో బాద్యతలు స్వీకరించారు. సందర్భంగా లైన్ ఇన్స్పెక్టర్లు జీనేనాయక్, సూరి, ఇన్స్పెక్టర్లు విశ్వనాథ్, జయరాంనాయక్, వెంకటేశ్‌తో పాటు ఇతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినులు



ముదిగుబ్బ,మేజర్ న్యూస్ : ధర్మవరంలో నిర్వ హించిన డివిజన్ స్థాయి ఖో ఖో క్రీడా పోటీలలో ప్రతిభ చాటిన మండలంలోని కొడవాండ్లపల్లి హైస్కూల్ విద్యార్థినులు జిల్లా సాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు శంకర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వ ర్యంలో నిర్వహించిన పీడా పోటీలలో అండర్ 14 బాలికల కోకో విభాగంలో ప్రవల్లిక, అనన్య, తేజ, శిరీష, హర్ష కల్పన లు తమ ప్రతిభ జాతి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలోను తన నైపుణ్యాన్ని చాటు కోవాలని, విద్యార్థు లలో దాగి ఉన్న ప్రతిభను, అభిరుచిని గుర్తించి అందులో వారు నిష్ణాయతులు కావడానికి వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శాంతి లింగమును ఈ సందర్భంగా అభి నందించారు.

## పౌష్టికాహార మాసోత్సవాలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకో వడం వల్ల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఐసిడిఎస్ సి డి పి ఓ రాధిక పేర్కొన్నారు. గురువారం ఎన్.పి కుంట మండల పరిధి లోని వెస్ట్ నడిమిపల్లి పంచాయతీ వడిపల్లి గ్రామం నందు ఐసిడి ఎస్ సూపర్వైజర్ లక్ష్మిదేవి ఆధ్వర్యంలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకో వడం వల్ల మంచి మెరుగైన ఆరోగ్యంగా చేకూరుతుందని పుట్టబోయే బిడ్డ ఎటువంటి అనారోగ్యాలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేసే పౌష్టికాహా రాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని గర్భిణి బాలింతలకు సూచించారు. పౌష్టిక ఆహారంతోనే రక్తహీ నత మహిళల్లో పిల్లల్లో రక్తహీనత తలె త్తకుండా ఉండేందుకు ఆహారంలో అధికంగా చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవా లని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణి ఆరు సంవత్సరాల వరకు పిల్లలకు సంరక్షణ ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుం టుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్తలు భాగ్యమ్మ, అనసూ యమ్మ, కళ, శివమ్మ, రెడ్డెమ్మ, ప్రమీల దేవి, పద్మావతి, లక్ష్మి దేవి, అంజనమ్మ, బాలిం తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నల్లమాడ, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ స్వచ్ఛత కార్యక్రమం పట్ల మండలంలోని దొన్ని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ రాగినేని సరస్వతి అధ్యక్షతన గ్రామ కార్యదర్శి రామ్మోహన ఆధ్వర్యంలో ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం పై విద్యార్థులకు అవగా హన కల్పించి వీటి పట్ల అభిప్రాయాలను తెలుసుకునే విధంగా ఈ వ్యాసరచన పోటోలు ఉంటున్నా యని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలు విజేతలైన వారికి అక్టో బర్ 2 గాంధీ జయంతి సందర్భంగా బహు మతులు ప్రధానం చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటరమణ, సభ్యులు, ప్రధానోపా ధ్యాయులు గీత, ఉపాధ్యాయ బృందం జయరాం నాయక్, భయారెడ్డి, గ్రామస్తులు, తెదేపా వైసీ గంగులప్ప, పెద్దప్ప నాయుడు, నాగరాజు నాయుడు, బిజెపి గంగులప్ప, కిష్ట,శివ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుత్తికోట కేంద్రంగా పర్యాటకాన్ని అభివృద్ధి పరచండి

**– వైఎస్ఆర్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : గుత్తికోట కేంద్రంగా జిల్లాలో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేయాలని వైఎస్ఆర్ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా అనంతపురం పట్టణంలో రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గుత్తి కోటకేంద్రంగా పర్యాటకాన్ని చేయాలన్నారు గుత్తి కి దగ్గరగా ఉన్న వాల్మీకి ,బెలుమ్ కేవ్స్ లను కలుపుతూ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు.పర్యాటక హోటళ్లను ఏర్పాటు చేసి టూరిజం అభివృద్ధి కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందివ్వాలన్నారు. అనంతపురం జిల్లాలోని పెన్నాహోబిలం తాడిపత్రి దేవాలయాలు యాడికి దగ్గర కోన ఆలూరు కోన జలపాతాలు జమ్ముద్వీపచక్రం రాయదుర్గం పురాతనమైన కోటలు దేవాలయాలతో పాటు పిఎబిఆర్ ఎంపీఆర్ డ్యాముల వద్ద పార్కులను అభివృద్ధి పరచాలన్నారు.అనంతపురం పట్టణంలో పార్కులను అభివృద్ధి పరచాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ విమోచన సమితి నాయకులు కాశీరావు ,జ్ఞానేశ్వర్ రెడ్డి ,హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలుతున్న ఇసుక

**–రూ.వేలకువేలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న ఇసుక మాఫియా – పట్టించుకోని పోలీసులు**

**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** మండలంలో ఇసుకను అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. నూతన ప్రభుత్వం వచ్చాక ఇసుకను ఉచితంగా ఇల్లు నిర్మించుకొనే లబ్దిదారులకు అందిస్తామని, కేవలం రవాణా ఖర్చులు చెల్లిస్తే చాలన్న పేర్కొంది. దీనిని ఆసరాగా చేసుకొన్న కొందరు ఇసుక మాఫియాకు తెరలేపి, తెల్లవారుజాము నుండే ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తూ సొమ్ము చేసుకొంటున్నారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ గుండా తరలిస్తున్నా పోలీసులు పట్టించుకోలేదన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ట్రాక్టర్ ఇసుక రూ. 5వేల వరకు విక్రయిస్తున్నట్లు మండల కేంద్ర ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు మాఫియాగా ఏర్పడి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, పోలీసులకు మామూళ్లు ఇస్తే చాలు, రోజూ ఐదారు ట్రిప్‌ల ఇసుకను తరలించుకోవచ్చు అని పలువురు పేర్కొంటున్నారు. ఇష్టాను సారంగా ఇసుక తరలింపు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీసులపై ఉంది. ఇసుక ట్రాక్టర్ల తరలించే సీజ్ చేయాలని మండల ప్రజల కోరుతున్నారు.



# పుట్టపర్తి బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మున్సిపల్ అధికారులు బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదొడ్లను పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద ఆదేశాల మేరకు సానిటరీ అధికారి శివయ్య ఆధ్వర్యంలో పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, ఉమా శంకర్, మోహన్ కుమార్, వందన తదితరులు మరుగుదొడ్లను పరిశీలించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా శానిటరీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ఆదేశాల మేరకు మరుగుదొడ్లను శుభ్రం చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా చిత్రవతి రహదారి నుంచి ఎనుములపల్లి వరకు పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రజలకు తెలిపి తమ పరిధిలో ఉన్న సెక్షన్లలో చెత్తబుట్టలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలందరూ వ్యర్థాలను చెత్తబుట్టలోనే వేయాలని సూచించామన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ అధికారిగా జ్ఞానానంద రెడ్డి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్: మండలంలోని మర్రికొ మ్మదిన్నె గ్రామానికి చెందిన విశ్రాంత వీఆర్వో దానంరెడ్డి పెద్దిరెడ్డి, అరుణ కుమారి దంప తుల కుమారుడు జ్ఞానానంద రెడ్డి పులివెందుల డివిజన్ సి. టి.ఓ. (కమర్షియల్ టాక్స్ అధికారి )గా భాధ్యతలు స్వీకరిం చారు. గత ఏడాది విడుదల అయిన గ్రూప్ 1 ఫలితాల్లో ప్రతిభ చూపి అసి స్టెంట్ కమీషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ అధికారిగా ఎన్నికయ్యారు. విజయవాడ హెడ్ ఆఫీస్ లో 12 నెలలు శిక్షణ పూర్తి చేసుకొని అసిస్టెంట్ కమీషనర్ గా భాధ్యతలు గురు వారం స్వీకరించినట్లు అతను తెలిపారు. టాక్స్ ఎగవేత జరగకుండా ప్రభు త్వానికి సకాలంలో పన్ను చెల్లించేలా డీలర్స్ కి అవగాహన కల్పించి తన వంతు భాధ్యత వహిస్తానని తెలిపారు. మండల ప్రజలు పెద్దలు అభినందనలు తెలియజేసారు.

## డెంగ్యూ,మలేరియాపై అవగాహన కార్యక్రమం..



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని 30 వ వార్డు లో బాలికల వసతి గృహంలో శు క్రవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా పై బాలికలకు వైద్యులు అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా తీసుకోవాలసిన తగు జాగ్రత్తలను సూచించారు. అలాగే మన చుట్టూ పరిసరాల పరిశుభ్రం గా ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు,హాస్టల్ వార్డెన్ సువర్ణ రెడ్డి, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో శుక్రవారము డ్రైడే ఫ్రైడే నిర్వహించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడాలని, గ్రామంలోనీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపారు. మలేరియా, డెంగ్యూను దూరంపెట్టండ ని, ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సంతోషకరమైన జీవనం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామజిక ఆరోగ్య అధికారి నగేష్, ఎం ఎల్ హెచ్ పి అపర్ణ ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.



# మరుగుదొడ్లకు తలుపులు లేకపోతే ఎలా..?

## - గురుకుల పాఠశాల సిబ్బందిపై ఎమ్మెల్యే అసహనం - పాఠశాల ఆకస్మిక తనిఖీ..వంట సరుకుల నాణ్యతా లోపం..!



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** బాలికల గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లకు తలుపులు, గొళ్లలు లేకపోతే ఎలా అంటూ సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అసహనం వ్యక్తం చేశారు.మండలం పరిధిలోని కొర్రపాడు గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలను నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో వంట గదిని పరిశీలించగా ఎండిపోయిన ఆకుకూరలు, నాసిరకం కూరగాయలు, చిన్న సైజు కోడిగుడ్లు చూసి ఎమ్మెల్యే శ్రావణి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. పాఠశాల లోని బయలు ప్రాంతంలో పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి ఉండడంతో హాస్టల్ భవనంలోకి పాములు,విష కీటకాలు వస్తున్నాయి వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలనీ యాజమా న్యాన్ని ఆదేశించారు.అలాగే హాస్టల్ లోని టాయిలెట్స్ లో కనీసం తలుపులకు గొళ్లలు లేవు,అలాగే విద్యార్థులకు వేడి నీళ్లు అందించే వాటర్ గీజర్ పని చేయకపోవడంతో చలి కాలంలో విద్యార్థుల పరిస్థితి ఏంటి అని ప్రిన్సిపాల్ ను ప్రశ్నించారు.అలాగే విద్యార్థినులకు ఇచ్చే మందులు, శానిటరీ కిట్లు కాలం చెల్లినవి ఎందుకు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 7



నెలల నుండి ఆయాలకు, స్వీపర్లకు జీతాలు అందలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత వైసిపి ప్రభుత్వం నాడు నేడు అని ఆర్భాటాలు తప్ప విద్యార్థులకు ఎలాంటి వసతులు లేవు అని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజోస్నా, తహసిల్దార్ పుణ్యవతి,టిడిపి నాయకులు పసుపుల శ్రీరామ్ రెడ్డి, నార్పల బాబు, ఓబుల పతి,ఎంపీటీసీ ఆదినారాయణ చిన్న ఆంజనేయులు స్థానిక నాయకులుపాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 6301107116

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

## - పత్తి పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు

**మడకశిర, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లెడు గుంట గ్రామంలో శుక్రవారం ప్రకృతి సేద్యంలో సాగుచేసిన పత్తి పంటను జిల్లా వ్యవసాయశాఖ అధికారి వైవి సుబ్బారావు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం లో పంటలను సాగు చేయడం వలన మిత్ర పురుగులు అభివృద్ధి చెందడమే కాకుండా పంట దిగుబడి పెరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ డివిజన్ అధికారి రమేష్ మాట్లాడుతూ, పంటకు ఘనజీవామృతము వేయడం ద్వారా నేలలో సారం పెరుగుతుందని, ద్రవ జీవామృతం,నీమాస్త్రం పిచికారి చేయడం ద్వారా పంటలకు ఎటువంటి తెగుళ్ళు సోకవని ప్రధానంగా ఈ ద్రవ జీవామృతం పిచికారి చేయడం ద్వారా పంట పూత ,పిందె బాగా వచ్చి అధిక దిగుబడిని సాధించవచ్చు అని ఆయన వివరించారు. పత్తితోపాటు అంతర పంటలుగా కంది సాగు చేయడం వలన అదనపు ఆదాయం కూడా పొందవచ్చు అని సుబ్బారావుకు ఆయన వివరించారు. అనంతరం రైతు విశ్వనాథ్ మాట్లాడుతూ,గత ఐదు సంవత్సరాలుగా తాను ప్రకృతి వ్యవసాయం చేస్తున్నానని , ప్రకృతి వ్యవసాయం లోపంట పండించడం వలన ఖర్చు బాగా తగ్గిందని, పంట దిగుబడి బాగా పెరిగిందని , తమ కుటుంబానికి ఆరోగ్య సమస్యలు లేవని దీనికి కారణం ప్రకృతి వ్యవసాయం పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారానే అని రైతు విశ్వనాథ్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు



కృష్ణ మీనన్,ఎపిసిఎన్ఎఫ్ జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య,డీఎంఎం టీ ఎల్ నరేంద్ర,, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, ఏం ఏం టి ఎల్ రంగయ్య, మాస్టర్ ట్రైనర్ రమేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది శ్రీరామ్ నాయక్,యూనిట్ ఇన్చార్జి రమేష్ ,ఐసీఆర్ పి నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

# సహకార సంఘం అభివృద్ధిలో రైతులు భాగస్వాములు కావాలి

## - సహకార సంఘం (బ్యాంకులో) ఆధారాలు సమర్పిస్తేనే ఓటు హక్కు - సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ప్రభాకర్ నాయక్

**అమడగూరు, మేజర్ న్యూస్ :** సహకార సంఘం అభివృద్ధికి రైతులు భాగస్వాములు కావాలని సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి ప్రభాకర్ నాయక్ రైతులను కోరారు. శుక్రవారం ఆమడగూరు సహకార బ్యాంకులో జనరల్ బాడీ సమావేశం( మహాసభ) నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సహకార సంఘ పర్సన్ ఇంచార్జ్ ప్రభాకర్ నాయక్ మాట్లాడుతూ సహకార సంఘం ప్రతి ఏడాది రెండు సార్లు సంఘంలో ఉన్న రైతులతో కలిసి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహి స్తామన్నారు. అందులో భాగంగా ఆమడగూరు సహకార సంఘం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్ర మాలతో పాటు, సహకార సంఘం చేపట్టిన క్రయవిక్రయాలపై చర్చించేం దుకు జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రాథమిక సహకార పరపతి సంఘం ( సొసైటీ) బ్యాంకులో రైతులకు



సంబం ధించిన పంట రుణా లు, తదితర డాక్యుమెంట్లు కంప్యూటరీ కరణ,( ఆన్లైన్ ) జరుగుతుం దన్నారు. సహకార సంఘంలో సభ్యత్వం ఉన్న రైతులందరూ తమ పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు, ఆధార్, రేషన్, పాన్ కార్డు, జిరాక్స్ ప్రతులుతో పాటు, రెండు పాస్ ఫోటోలు, ఆమడగూరు సహకార సంఘం కార్యాలయంలో అందజేయాలన్నారు. లేనిపక్షంలో డైరెక్టర్ ఎన్నికలలో ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉండదని సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ప్రభాకర్ నాయక్ స్పష్టం చేశారు. ఆమడగూరు సహకార సంఘంలో దాదాపు 3221 మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని అందులో 2700 మంది రైతులు ఆధారాలు సమర్పిం చారని మిగిలిన రైతుల కూడా వారం లోగా ఆధారాలు సమర్పిం చాలన్నారు. అలాగే సహకార బ్యాంకులో పంట రుణం తీసుకుని మృతి చెందిన వారు ఆ కుటుం బంలో వారసుల పేరు తో పంట రుణం మార్చేందుకు సహకార సంఘం వెసులుబాటు కల్పించిందన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసు కోవాలని ఆయన తెలిపారు. అనంతరం జనరల్ బాడీ సమా వేశంలో తీసుకున్న నిర్ణయాలను జిల్లా సహకార బ్యాంక్ ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పిస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో సహకార సంఘం ఆడిటర్ సాహిద్ బాషా, మేనే జర్ గోపాల్, సహకార సంఘం సీఈవో పద్మ నాభరావు, సిబ్బంది నాగవేణి , రమణా రెడ్డి, గోవిందు, రైతులు పాల్గొన్నారు.

# వైద్యులకు సన్మానం

## - ట్రైనీ ఎస్సైకు శస్త్ర చికిత్స విజయవంతం చేసినందుకు సన్మానం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామస్వామి నాయక్ ను పిటిసి డిఎస్పీలు నీలకంఠేశ్వరరెడ్డి, శ్రీనివాసులు శుక్రవారం సన్మానించారు. పిటిసిలో ఆర్ఎస్ఐగా ట్రైనింగ్ చేస్తున్న తిరుపతి జిల్లాకు చెందిన మురళి నాయక్ కు విపరీతమైన కడుపునొప్పి రావడంతో ఈనెల 24వ తేదీన అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చేర్చారు. దీంతో పరీక్షించిన వైద్యులు శస్త్ర చికిత్స అవసరమని సూచించారు. దీంతో అతనికి అత్యవసర వైద్య విభాగంలో మెరుగైన వైద్య సేవలను అందించి అతనికి ఆరోగ్యాన్ని అందించారు. దీంతో వైద్య బృందాన్ని పిటిసి బృందం ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐలు పవన్ కుమార్ వేణుగోపాల్ ఆర్ఎస్సై సుందరం తదితరులు పాల్గొన్నారు.



# జేఆర్ సిల్క్స్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

-ముఖ్యమంత్రికి లేఖ రాసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ధర్మవరం మేజర్ న్యూస్:** చేనేత కార్మికుల పొట్టకొడుతూ చేనేత నిబంధనలకు విరుద్దంగా అక్రమాలకు పాల్పడుతున్నజేఆర్ స్కిల్స్ యజమాని జింకారామాం జినేయులుపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమకు ధర్మవరం పుట్టినిల్లులాంటిదని అలాంటి ధర్మవరంలో జేఆర్ స్కిల్స్ ప్రైవేటు లిమిటెడ్ యాజమాన్యం జెట్ లూమ్స్ ఏర్పాటుచేసి రిజర్వేషన్లకు విరుద్ధంగా ప్యూర్ టూ ప్యూరీచీరలు తయారు చేస్తున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. వీటి వల్ల చేనేత చీరలకు గిట్టుబాటు ధర లేక నేతన్నలు బలవన్మరణాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. జేఆర్ స్కిల్స్ బారీఎత్తున సబ్సిడీపై ప్యాక్టరీ ఏర్పాటుచేసి దాదాపు 200 పైగా జెట్రూమ్స్ రోజుకు 600 నుంచి 800 ప్యూర్ టూ ప్యూర్ చీరలు తయారు చేస్తూ అక్రమార్కులకు పాల్పడుతున్నారన్నారు. కొందరు విచారణ నిమిత్తం వెళ్లిన అధికారులు కూడా ఆయనతో ముడుపులు తీసుకుని ప్యాక్టరీకి క్లీన్చిట్ ఇస్తున్నారని ఆయన పిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాకుండా తన పరిశ్రమలో స్థానిక చేనేతలను పక్కన పెట్టి బీహార్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన కూలీలతో పనులు చేయించుకుంటున్నారని, వీటి వల్ల స్థానికులు ఉపాధి పూరీ బిగా కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. చేనేతపై అవగాహన కల్గి ఉన్నమీరు చేనేత రిజర్వేషన్చట్టాన్ని కఠినంగా అమలు చేసేలాచ ారవ చూపడంతో పాటు ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ధర్మవరంలో ఏర్పాటుచేయాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. నేతన్న నేస్తంపథకాన్ని రూ.24 వేల నుంచి రూ.36వేలకు పెం చికూలీమగ్గాలలో పనిచేసే వారికికూడా ? పథకాన్ని వర్తింపచేయాలని ఆయనకోరారు. చేనేతలపై కేంద్ర ప్రభుత్వంవిదించిన జీఎస్టీని రద్దుచేసి ఆదరణ పథకాన్ని పునరుద్దరించాలని ఆయన కోరారు. రాష్ట్ర బడ్జెట్లో రూ.1000కోట్లు కేటాయించి ప్రతికార్మికునికి 3 సెంట్ల స్థలంతోపాటు పక్కా ఇళ్లు, వర్క్ షెడ్లు ప్రభుత్వమే ఉచితంగా నిర్మించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. జేఆర్ స్కిల్స్లో జరుగుతున్న అక్రమాలపై సీఎం చంద్ర బాబు నాయుడుతోపాటు జిల్లాకు చెందిన మంత్రిసవిత, మంత్రి సత్య కుమార్ యాదవ్ లకు కూడా లేక పంపారు



## కళాశాలలకు అనుగుణంగా ఎస్సీ బాలుర హాస్టల్ను మార్చాలి - ఏఐఎస్ఎఫ్

అనంతపురము రూరల్ మేజర్న్యూస్: అనంతపురం నగరంలో హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ను నగరంలోకి మార్చాలని, ఎస్సీ,ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతురాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్లో అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఎస్సీ బాయ్స్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులు కళాశాలకు రావాలంటే సుమారు ఎనిమిది నుంచి పది కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి ఉందన్నారు. నగరంలో ఆర్ట్స్ కళాశాల, ఎస్ఎస్బీఎన్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే నగరంలో ఏదైనా అద్దె భవనం చూసి విద్యాసంస్థలకు దగ్గరలో విద్యార్థులకు అనుగుణంగా వసతి గృహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఎస్సీ హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉండని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహ యాదవ్ ,వెంకట్ నాయక్ ,వంశీ ,చందు, నగర అధ్యక్షు,కార్యదర్శి మంజునాథ్ ,ఉమామహేష్ నాయకులు సమీర్ ,ఆనంద్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణాలు మాఫీ చేయాలని తహశీల్దార్కు వినతి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో సకాలంలో వర్షాలు పడలేదని, రైతులు వేసిన పంటలుచేతికి అందకరైతులు విలవిలలాడి పోతున్నారని, బ్యాంకుల నుండి తీసుకున్న రైతుల రుణాలను మాఫీ చేయాలని శుక్రవారం సిపియం ఆధ్వ ర్యంలో జిల్లా రైతు సంఘం సభ్యులు తిరుమల కొండ శ్రీరా ములు నల్లచెరువు మండల తహసీల్దార్ రవికుమార్కు విన తిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీరా ములు మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా వ్యవ సాయం తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోందన్నారు. కరువు విపత్తుల కారణంగా సకాలంలో వర్షాలు పడకపోవ న్నడంతో రైతులు పెట్టిన పంటలకు పండకపోవడం, అంతో ఇంతో కొద్దిగా పండిన పంటలు పండిన మార్కెట్ లో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నా రన్నారు.ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పొలాలను దుక్కి చేసి ఎరువాక చేశారని, కానీ సకాలంలో వర్షాలు పడక పోవడంతో పంటలు పండక ఎరువాక సాగు చేయడానికి తెచ్చిన అప్పులను తీర్చడానికి రైతులు ఇతర రాష్ట్రా లకు వలసలు వెళు తున్నారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి రైతుకు 2.50 లక్షల రూపా యలు అప్పులు న్నాయని ప్రభుత్వ లెక్కలు చెపుతున్నా యన్నారు. రైతులు అప్పులు తీర్చలేక పోతున్నారాన్నారు. ప్రభుత్వమిస్తున్న పావలా వడ్డీ, సున్నా వడ్డి కూడా సక్రమంగా రైతుకు అందలేక పోతోందన్నారు.అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా రైతులు సుమారుగా పాడి పశువులపై ఆధార పడిపాలను విక్రాయి స్తూ జీవనం సాగిస్తు న్నారని పాలకు సరైన గిట్టుబాటు ధర లేక పాడి పరిశ్రమ రైతులు ఇబ్బందుల పాలు అవుతున్నారన్నారు.తక్షణమే జిల్లా వ్యాప్తంగా ఉన్న 32 మండలాలను కరువు మండలాలుగా ప్రక టించాలని అన్నదా తల సాయం 20 వేల రూపాయలు ఇవ్వా లన్నారు.ఖరీఫ్, రబి సీజన్ లో కరువు తూపాను లతో నష్టపోయిన రైతులకు పంటల భీమా ఇవ్వాలన్నారు.జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు లకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలన్నారు. రైతుల వ్యవసాయ బోరు బావులకు మీటర్లు వద్దని, జిఓ నెంబర్ 22 ను రద్దు చేయాలన్నారు. భూ యజమాని సంత కంతో సంబంధం లేకుండా కౌలు దారులైన రైతులకు గుర్తింపు కార్డు ఇచ్చి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇవ్వాలని ఏపీ రైతుసంఘం మండల కమిటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశా మన్నారు. కార్యక్రమంలో మండల రైతుసంఘం కార్యదర్శి వెంకట స్వామి, పలువురు రైతులు వినతిపత్రం అందచేసిన వారిలో ఉన్నారు.

## మొక్కలు నాటడం మనందరి బాధ్యత




**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం గణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు మొక్కలు నాటే కార్యక్రమం పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి గారి చేతుల మీదుగా కార్యక్రమం జరిగినది ఏది కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత హేయ్ సేవ కార్యక్రమం మంగళూరు కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ వారి చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమంత్ కుమార్ పాల్గొని 100 మొక్కలు నాటడం జరిగింది. హైస్కూల్ ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ పిల్లలు సహాయంతో మొక్కలు నాటి వారి పరిరక్షణ స్కూల్ పిల్లలు బాధ్యతగా పెంచే విధానం అడాప్టింగ్ సిస్టంలో మొక్కలు పెంచడానికి పిల్లలు ఎంతో సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం హేమంత్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పిఎంకె కె ఎస్ కె సెంటర్స్ ని అన్ని ప్రాంతాల్లో సౌలభ్యం ఇస్తున్నారు. ఈ సౌలభ్యాన్ని రైతు బాంధవులు వినియోగించుకోవాలని కోరారు ఈఎంకేఎస్ కె సెంటర్ లో సాయిల్ టెస్టింగ్ రైతులకు కావలసిన విత్తనాలు పోషకాంశాలు పురుగుమందులు వైజ్ఞానిక సలహాలు లభిస్తాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ పాత్రికేయుడు నరసింహులు మృతి

### - నివాళులర్పించిన పాత్రికేయులు



అమడగూరు, ఓడి చెరువు: మేజర్ న్యూస్: ఆమడగూరు మండల సీనియర్ పాత్రికే యులు తోళ్ల నరసిం హులు (54) శుక్రవారం అనారో గ్యంతో మృతి చెందారు. నరసిం హులు గత మూడు నెలలుగాతీవ్ర అనారో గ్యంతో బాధపడుతూ శుక్రవారం మహమ్మ దాబాద్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరసింహులు వార్త దినపత్రికలో దాదాపు 15 సంవత్సరాలుగా పాత్రికేయునిగా పనిచేసి మండలంలో అందరి మన్ననలను పొంది అనేక సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాత్రికేయులు నరసింహులు కృషి ఎల కట్టలేని దని పలువురు కొనియా డారు. పాత్రికేయులు నరసింహులు మృతికి మండల పాత్రికే యులు నివాళుల ర్పించారు. సీనియర్ పాత్రికేయులు నరసింహులు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మండల పాత్రికేయు లు ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించాలి..

### - ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి

హిందూపురం మేజర్ న్యూస్: రూరల్ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని శుక్రవారం ఎంఈఓ గంగప్ప కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల పోస్టులు హిందూపురం వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని ఇవ్వాలి విద్యాసంస్థలు ప్రారంభమయ్యి 3 నెలలు అవుతున్న గాని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు లేవు ఇప్పటివరకు సగం సగం ఎవడు కూడా ఇచ్చారు మిగతా పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు ఇవ్వలేదు, వీలైనత తొందరగా ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థి విద్యార్థినీలకు సమస్యలు పరిష్కరించి పేద విద్యార్థులకి నాణ్యమైన విద్య భోజనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లాఉపాధ్యక్షులు నరసింహమూర్తి , నియోజకవర్గ అధ్యక్షులు దేవరాజు, కోశాధికారి పవన్, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గోపి , పట్టణ నాయకులు జాయిద్.నూర్. గిరి,ఆరిఫ్,అశ్వక్, వహీద్ పాల్గొన్నారు.




## కదిరి ఎంపీడీఓగా పోలప్ప



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ మండల ప్రజా పరిషత్ మండల అభివృద్ధి అధికారిగా పోలప్ప శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్య తలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై కదిరి మండల ఎంపీ డీవోగా వచ్చినట్లు తెలిపారు. మండలం లో కూలీలందరికీ ఉపాధి పనులు కల్పనతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని వివరించారు. అలాగే మండల ప్రజలకు నిత్యం అందుబా టులో ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీడీవో పోలప్ప వివరించారు. బాధ్య తలు చేపట్టిన ఎంపీడీవో పోలప్పకు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములలో పరిశ్రమలు నెలకొల్పాలి

**– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు జగదీష్..**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లాలోని చిలమత్తూరు మండల పరిధిలోగల లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములలో పరిశ్రమలు నెలకొల్పాలని సిబిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు జగదీష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ లేపాక్షి నాలెడ్జ్ హబ్ కోసం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2004లో 8844 ఎకరాల భూమిని సేకరించారని, ఈ భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని, బెంగళూరు విమానాశ్రయానికి దగ్గరలో ఉన్నందున వేగంగా అభివృద్ధి చెందుతుందని పేదలను నమ్మించి కారు చౌకగా భూములు లాక్కున్నారన్నారు. భూములు తీసుకున్న హిందూ సంస్థ అక్కడ ఎలాంటి పరిశ్రమలు నేటికీ ఏర్పాటు చేయకపోగా, ఆ భూములను 105 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ 5000 కోట్లకు తాకట్టు పెట్టిందన్నారు. తెలుగుదేశం తో పాటు ఇతర పార్టీలతో కలిసి సిపిఐ ఆందోళనలు నిర్వహించిందని, సేకరించిన భూములలో పరిశ్రమలు నెలకొల్పాలని లేదంటే తిరిగి వాటిని రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు నిర్వహించామన్నారు. వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేనల్లుడు రవీంద్రనాథ్ రెడ్డికి ఈ భూములు కట్టడానికి ప్రయత్నం చేశారని, తెలుగుదేశం పార్టీతో కలిసి ఆందోళనలు చేపట్టి వాటిని నిలువరించామన్నారు. ఒప్పందం ప్రకారం లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములలో పరిశ్రమలు పెట్టాలని, పరిశ్రమలు పెట్టని పక్షంలో ఆ భూములను తిరిగి రైతులకు ఇచ్చే విధంగా అగ్రిమెంట్ జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా స్పందించి ఆ భూములను స్వాధీనం చేసుకొని వాటిలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని లేదంటే రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### జెట్ పవర్ లూమ్స్ రాకతో చేనేత రంగం కుదేలు...

జెట్ పవర్ లూమ్స్ రాకతో చేనేత రంగం కుదేలు అవుతోందని సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. భారతదేశంలో చేనేత పరిశ్రమకు ప్రసిద్ధిగాంచినటువంటి ధర్మవరంలో చేనేతలకు గత 15 ఏళ్లుగా గడ్డుకాలం దాపరించిందన్నారు. పట్టణంలో దాదాపు 30 వేల మంది ఉన్న చేనేత కార్మికుల జీవన విధానాన్ని అగమ్య గోచరంగా పడేసే పద్ధతుల్లో పవర్లూమ్స్ వచ్చాయి. వాటి స్థానంలో నేడు జెట్ పవర్ లూమ్స్ వచ్చాయి. కొందరు వ్యాపారులు కోట్లాది రూపాయల వ్యయంతో వీటిని ఏర్పాటు చేశారన్నారు. జెట్ పవర్ లూమ్స్ ఏర్పాటుతో వేలాది కుటుంబాలకు పని లభించడం లేదని, భవిష్యత్తులో వేలాది మంది కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. ధర్మవరంలో ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల సూచనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మహిళ అంత్యక్రియలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సోమందపల్లికి చెందిన నూర్జహాన్ సుమారు 50 సంవత్సరాలు ఉన్నాయి అనారోగ్యంతో నిన్న రాత్రి 12 గంటలకు చనిపోయినది. ఆమె వెంట భర్త ఒక్కడే ఉన్నాడు. అతనికి 60 సంవత్సరాలు ఉంటాయి. అతనికి తోడు బంధువులు ఎవరూ లేకపోవడంతో సోమిందపల్లి , సత్యసాయి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ కు తెలియజేయగా అనంతపురంసిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శి లిరాంభూపాల్లి కు తెలియజేయగా ఇక్కడ ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేయడం జరిగినది అంత్యక్రియలకు అనంతపురం లిముతవల్లి షకీల్ షఫీ లిఆవాజ్లి కమిటీ వారుతెలియజేయగా వారు వెంటనే స్పందించి అంత్యక్రియ లకు ఏర్పాటు చేయడం జరిగింది. షకీల్ షఫీ గారికి ఆవాజ్ నగర కమిటీ తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఆవాజ్ నగర్ కార్యదర్శి వలిఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామ్ రెడ్డి ,ప్రకాష్ రెండో పట్టణ ఆవాజ్ కార్యదర్శి ఇర్ఫాన్, గౌస్ , వన్నూర్ వలి, బాబావలి ,అక్బర్ ,ఇస్మాయిల్ ,నల్లప్ప , పీరా, హాజీ, షరీఫ్,అలీ ,రియాజ్ ,ముబారక్ ,నూర్, యాస్మిన్ పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల నివాళులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని మసక వంక పల్లికి గ్రామానికి చెందిన తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు చాగలేటి ఎల్లప్ప (60) సంవత్స రాలు ప్రమా దవశాత్తుపడి మృతి చెందారు. ఈ విషయం తెలుసు కున్న నల్లమాడ మండల తెదేపా నాయకులు గ్రామానికి వెళ్లి భౌతికయానికి సందర్శించి పూలమాలలు వేసి నివాళుల ర్పించారం. ఆపై కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని పార్టీ అన్ని విధాల సహాయం చేస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలేశంకర్, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు కె బయారెడ్డి , సిపి చంద్ర, వల్లం క్రిష్టప్ప, కె శ్రీనాథ్, ఎం రవికుమార్, మహేంద్ర నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మంజునాథ రెడ్డి, ఆంజనేయులు నాయుడు,డి. హరి బాబు, జి.శివారెడ్డి, పి జయప్ప,ఎం. నరసింహులు, రాము, సి రవి కుమార్ నాయకులు పాల్గొన్నారు.

## అనంతకు చేరిన మాదిగల కృతజ్ఞత యాత్ర

**అనంతపురము రూరల్, మేజర్ న్యూస్ :**



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రెండు రాష్ట్రాల సమన్వయకర్త పేరుపోగు వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఈనెల 16న హిందూపురములో మొదలైన మాదిగల కృతజ్ఞతయాత్ర శుక్రవారం అనంతపురముకు చేరుకుంది. రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావుకుకు శుక్రవారం నగరంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాశేపల్లి రామాంజినప్ప ఆధ్వర్యంలో భారీగా ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని టవర్ లాక్ నుండి అంబేద్కర్ సర్కిల్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య సదస్సు వ్యవస్థాపకులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ , గంగిశెట్టి రజినీకాంత్ ,మద్దిలేటి గోవిందప్ప, నాగరాజు , ఓబులేసు ,రామంజప్ప ,సుమన్ ,మంద ఆదిశేషు చిరంజీవి ,తదితర పాల్గొన్నారు.

### రాష్ట్రపద్మశాలి, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన నందం అబద్దయ్యను శుక్రవారం మంగళగిరి వారి స్వగ్రామంలో కార్పొరేషన్ సభ్యులు పోతుల లక్ష్మి నరసింహులు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలియుల అభివృద్ధి కోసం కలసి కట్టుగా పనిచేద్దామని కోరారు.



## సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురం సర్వజన ఆస్పత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు దివంగత హాజీ మెహరునిస నాలుగవ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త నబి రసూల్, కుటుంబ సభ్యులు జావిద్, అమానుల్లా, బాబా మెహబూబ్, అలీ ఖాన్ సహకారంతో 250 మందికి అన్నదానం చేసినట్లు నిర్వహించినట్లు నిర్మల మురళి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రిజ్వాన, సుబ్రహ్మణ్యం, కిష్టప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రపంచ పర్యాటక దినోత్సవం




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశాంక్ మౌళి ముఖ్యఅతిథిగా హాజరై దేశ ఆర్థిక వ్యవస్థలో పర్యాటక చాలా కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భారతదేశం ఘనమైన వారసత్వ కలిగిన దేశమని, ఎందరో విదేశీయులు భారతదేశ పర్యటనకు వస్తారన్నారు. పర్యాటకరంగా ప్రాముఖ్యత పెరగడం వల్ల మన సాంస్కృతిక విలువ కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు సహదేవుడు, సుధాకర్, పద్మావతి నాగభూషణం, హిందీ అధ్యాపకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు శింగనమల ఇన్‌ఛార్జ్‌గా గంగా రాజేష్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సూచనల మేరకు అనంతపురం జిల్లా అసెంబ్లీలకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి యువ మోర్చా నాయకులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. ఈ మేరకు శింగనమల నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జ్‌గా గంగా రాజేష్ రెడ్డిని నియమించినట్లు యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేశ్ తెలిపారు. ఈ సందర్భంగా గంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీ ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోడీతోనే సాధ్యమవుతుందన్నారు. యువత అంతా ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని, కావున శింగనమల నియోజకవర్గంలో సభ్యత్వాన్ని ఎక్కువ సంఖ్యలో నమోదు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాకు అప్పగించిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించి శింగనమల నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని గంగ రాజేష్ తెలిపారు.

## హీరేహాళ్‌లో ఘనంగా పవన్ హెయిర్ సెలూన్ ఏసీ షాప్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న వైకాపా సీనియర్ నాయకుడు



హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పవన్ హెయిర్ ఏసి సెలూన్ షాప్ శుక్రవారం నిర్వాహకుడు శ్రీకాం త్ షాపు ఘనంగా ప్రారంభించారు. ఈ షాప్ ప్రారంభోత్స వంలో వైకాపా సీనియర్ నాయకుడు తొండ వెంకటేశులు, ముఖ్యఅతిథిగా పాల్గొని షాపును ప్రారంభించారు. దీంతో నిర్వాకుడు శ్రీకాంత్ నూతన వ రవాడితో షాపును ప్రారంభించి, వైకాపా సీనియర్ నాయకుడు తొండ వెంకటేశులను ఘనంగా పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పాత్రికేయులు మర్రి స్వామి, భాస్కర్ నాయక్, శివ ప్రసాద్, నిర్వాకుడు శ్రీకాంత్ బంధువులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాయి బ్రాహ్మణ సంఘం పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సిఐటియు మండల కన్వీనర్ బైపల్లి గంగాధర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో చర్చించిన తరువాత సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పైపల్లి గంగాధర్, అధ్యక్షులుగా గొడ్డుమర్రి నాగరాజు, ఉపాధ్యక్షులుగా సుగమంచి మల్లికార్జున, కోశాధికారిగా గురు ప్రసాద్, సహాయ కార్యదర్శిగా మల్లెల అశోక్, కోశాధికారిగా జై చంద్ర పలువురిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ కేవలం నాయి బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసమే సంఘం ఏర్పాటు జరిగిందన్నారు. ఏ సమస్య అయినా సంఘం దృష్టికి తెస్తే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల నాయకుడు కుంటి మధ్య రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుకూరు పల్లిలో తీరిన నీటి సమస్య

- ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని పంతు లచెరువు పం చాయతీ ఇందుకూరు పల్లి గ్రామం లో తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడింది. ఇటీవల గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా.. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా అని గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చా. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ నీటి సమస్య తీర్చాలని అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు, గ్రామపంచాయతీ నిధులతో బోర్ వేసి మోటార్ను అమర్చడం జరిగింది. శుక్రవారం ఎంపీడీవో శకుంతల సర్పంచ్ స్వర్ణలత రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామిలు బోరు మోటర్ ను ప్రారంభించారు. నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే కందికుంట దృష్టికి తీసుకెళ్లి.. వెంటనే పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విరివిగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** విరివిగా చెట్లను నాటి పర్యావర ణాన్ని పరిరక్షించే బాధ్యత విద్యా ర్థులపై ఉందని గ్రీన్ భారత్ చైర్మన్ శంకర నారాయణ పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని చిన్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెట్ల నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ప్రధాన ఉపాధ్యాయులు ప్రభావతమ్మ సహకారంతో తెలుగుదేశం నాయకులు సామకోటి ఆదినారాయణ, చెర్లోపల్లి రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ప్రభావతమ్మ మాట్లాడుతూ గ్రీన్ భారత్ ఫౌండేషన్ వలన విద్యార్థులకు మొక్కలు పంపిణీ తో పాటు మొక్కలు నాటడం ఒక బృహత్వమైన కార్యక్రమనీ జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి పర్యావరణాన్ని ఎంతో పరిరక్షిస్తున్నారని తెలిపారు.

## ఆర్సీపి జిల్లా కమిటీ రద్దు

కదిరి, మేజర్ న్యూస్ : కమ్యూనిస్టు ప్రమాణాలకు అనుకూలంగా లేని సత్య సాయి జిల్లా కమిటీని రద్దు చేయాలని, పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అదేవిధంగా కొత్త జిల్లా కమిటీని ఎన్నుకునేం తవరకు ఒక తాత్కాలిక కమిటీని నియమించే అధికారం రాష్ట్ర కమిటీకి ఇస్తూ రాష్ట్ర కమిటీ తీర్మానం చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా, నియోజకవర్గ ప్రజలు, అధికారులు గమనించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ తెలియజేస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ రవి శంకర్ రెడ్డి తెలియజేశారు.కార్యక్రమంలో, మక్బుల్ బాష, డాక్టర్ నాగన్న, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఎంపీడీవో సమావేశ భవనం నందు శుక్రవారం అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్రాలలో పుస్తకాలు ఉంచుకునేందుకు ప్రత్యేక ర్యాకులు ఏర్పాటు చేసుకోవాలని, చిన్నారులకు పరిశుభ్రతపై ఈ వయసు నుంచే అవగాహన కల్పిం చాలని, అందులో భాగంగా చెత్తబుట్టలు కేంద్రాలలో ఉంచి, వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలో, చిన్నారులకు తెలియజేసి వాటిని వినియోగించుకునేలా తీర్చిదిద్దాలని, ఇలాంటి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో యాడికి ప్రాంతీయ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరణ

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు శుక్రవారం ఎంపీడీఓ గా బి.వెంకట రమణ రెడ్డి బాధ్యతలు స్వీక రించారు. సాధారణ బదిలీల్లో భాగంగా గాండ్లపెంట మండల ఎంపీడీఓ గా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ వెంకటరమణారెడ్డిని తెదేపా నాయకులు దొనికొండ ఆనంద్, అక్రమ్ భాష పలువురు తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కందికుంట పరామర్శ



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ మండ లంలోని ఎర్రదొడ్డి దగ్గర ఆత్మహత్య చేసుకొన్న ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులను కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పోస్ట్ మార్టం రూమ్ లో ఉదయ్ మృతదే హాన్ని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో ఆత్మ హత్యకు పాల్పడిన విషయంపై ఎమ్మెల్యే కందికుంట ఆరా తీశారు. గతంలో కదిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేసిన తమ్మిశెట్టి మధు ఒక కేసులో మధు అనేక మార్లు వారి కుటుంబం పై బెదిరించారని వారి వేధింపులు తాలలేక మా తమ్ముడు ఆత్మ హత్య చేసుకున్నాడని ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ కి తో పేర్కొన్నట్లు సమాచారం. సమగ్ర విచారణ జరిపిస్తామని మృతుడి కుటుంబానికి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది.

## రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు సమావేశం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణ తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల డిటీ నాగేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిధుల సమావేశం తహశీల్దార్ రజాక్ వలి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రజాక్ వలి సామావేశం నందు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నందు పోలింగ్ కేంద్రాల వికేంద్రీకరణ విషయంలో తాడిపత్రి పట్టణంలో కొన్ని పోలింగ్ కేంద్రాల పేరు మార్పుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు సూచనలను స్వీకరించి ఉన్నతాదికారుల అనుమతుల కొరకు ప్రతిపాదనలు పంపుటకు అంగీకరించడమైనది.ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ ఓటరు జాబితా నిరంతర ప్రక్రియ కావున డెత్ ఓటర్లను, డబుల్ ఓటర్లను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని తొలగించి వీలైనంత వరకు పరిపూర్ణ ఓటరు జాబితా రూపొందించాలని తహశీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.